

# "బంగారం పోయింట్లో"

ఇందువల్లి సాంబశివరావ్

ఆఫీసంతా బస్ స్టాండులా చాలా హడావుడిగా ఉంది. ఘరేం లేదు. ఇన్స్పెక్షను జరుగుతోంది!

భజగోవిందాన్ని బంగళాకు అర్జెంటుగా రమ్మనమని [illegible]గారి దగ్గరనుంచి ఫోను వచ్చింది. ఇన్స్పెక్షనుకు [illegible]పిన రికార్డులు అందించటంలో చెడుగుడు [illegible]తూన్న భజగోవిందం రెక్కలు కట్టుకు వాలేడు బంగళా వద్ద — బయట బెంచీ మీద ఒక క్షణం కూచొని దొరగారి ఆఫీసు రూం దగ్గరకు వెళ్ళి నుంచున్నాడు. స్ప్రింగ్ డోర్ పులి నోరులా తెరుచుకుంది. భజగోవిందం లోప ప్రవేశించగానే మూసుకుంది.

దొరగారు రివాల్వింగ్ చెయిర్‌లో గిర్రున ఒక్క ప్రదక్షిణం తిరిగి, ఆగేరు ... నోట్లో కాలుతున్న సిగిరెట్టు, చేతిలోని బంగారం నిబ్బు పెన్ను, కళ్ళల్లో వెలుగుతూన్న చింత నిప్పులలా విసాడను రివ్వు రివ్వున తిరుగుతూన్న సీలింగ్ ఫ్యాను, దొరగారి దర్పాన్ని దర్జానీ ఇనుమడింప జేస్తున్నాయి.

దొరగారు చూసి పారేసిన ఆఫీసు కాగితాల్ని ఏరి, మడచి, ఇస్త్రీ చేసి బయటకు పట్టుకు పోయేవాడు పేతయ్య జవాను.

"నమస్కారం సార్ ..." భజగోవిందం గరుత్మంతుడిలా వంచుని అన్నాడు.

"ఏం ఇంత లేటు చేశావ్?" దొరగారి గర్జన.

"ఫోను అందిన తక్షణం వచ్చి బయట బల్లమీద కూచున్నాను సార్."

"పడుకోలేకపోయావా? ఇనస్పెక్షను జరుగుతోందా?"

"జరుగుతోంది సార్ ..."

"ఎలా ఉంది?"

"వాళ్ళు రికార్డులు అడుగుతున్నారు. మేం ఇచ్చేస్తున్నాం."

"అడగ్గానే వేడి వేడి పెసరట్లులా అందిస్తున్నావుటయ్యా బుద్ధిహీనుడా!" గర్జించేరు దొరగారు.

"నో సార్...గీ పెట్టిందే వ్వటం లేదు సార్."

"రికార్డులు ఇవ్వటం మానేకండి. రికార్డులు ఇవ్వకపోతే సీరియస్ ... ఇచ్చిన వాట్లో పీకలమీదికి వచ్చే పేపర్సు ఏరేసి మరీ ఇవ్వండి ... జాగ్రత్తగా చూసుకోండి."

"చిత్తం సార్."

"ఏం రాస్తున్నారో వెయ్యి కళ్ళతో కనిపెట్టాలి."

"చిత్తం సార్ ..."

"రాసింది చూస్తున్నావా?"

"మధ్యలో చూడనీయరు సార్..."

"మధ్యలో కాక చివర్ని చూపెడతారుటోయ్ 'మొర్దబ్బాయ్' రాయకుండా అడ్డు తగలాలి ... తెలిసిందా?"

"యస్ సార్ ..."

"ఇనస్పెక్షను వాళ్ళకి సదుపాయాలన్నీ చేస్తున్నావా?"

"యస్ సార్ ... బృందావన్ హోటల్లో దింపి సమస్త సదుపాయాలు చేస్తున్నాం సార్."

"మాట రాకూడదు..."

"చిత్తం సార్ ..."

"చూడూ! ...ఆ రెండు ఫైళ్ళూ మాత్రం బయట పడకుండా చూడాలి. ఏ ఫైళ్ళో జ్ఞాపకం ఉన్నాయా?"

"పీ 99, టీ 77 ఫైళ్ళు సార్."

"అతి చాకచక్యంతో వ్యవహరించాలి ... లేకపోతే చస్తాం."

"ఆ మాట తమరు చెప్పాలా? ... వాళ్ళిద్దరు కాలాంతక, నరాంతకులండి ..."

"అయితే మరీ జాగ్రత్త."

"చిత్తం ... ఇద్దర్లో ఒకడు శివభక్తుడు. రెండో సూపర్నెంటు విష్ణుభక్తుడు ... ఇద్దరికీ జప తపాలు, నియమ నిష్ఠలూ ఉన్నాయి ..."

"అయితే ప్రమాదం ఆట్టే లేదు.

ఇద్దరి మధ్యా పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటోంది

"వండర్‌ఫుల్ ... తట్టెడు గడ్డి కొని ఇద్దరి మధ్యా వదలకుండా హోమం చేస్తాండు ఇన్‌స్పెక్షను తగలడి పూరుకుంటుంది.

"యస్ సార్. . . ఇద్దరిలో ఒక సూపర్నెంటు ఆశుకవి. . . ఫైలు కావాలంటే పద్యంలోనే చెబుతున్నాడు సార్. . . ఏది కావాలన్నా పద్యం తప్ప వచనం లేదండి. . ."

"వెరీగుడ్. . . ఈ సదవకాశం ఉపయోగించుకోవాలి. . . కవిత్వం గురించి కబుర్లలోకి దింపేయి, మరి లేవ శక్యం కాకుండా. ఒక చిన్న పద్యకావ్యం రాయమను. . . ఒక సన్మాన సభకూడా ఏర్పాటు చేయిద్దాం."

"యస్ సార్. . . ఆ రెండో సూపర్నెంటు కర్ణాటక మ్యూజిక్‌లో డిప్లమా హోల్డరుట. . . రాగాలాపన చేస్తూనే ఉన్నాడు సార్. .. మధ్య మధ్య స్వరం వేస్తూంటాడు—సంగీతం పిచ్చి బాగా ఉంది సార్. . . దా. . . నీ. నీ. .. దాదా. . .దా పప్పపద అంటూ చంపుతున్నాడు సార్."

"ఎక్సలెంట్. . . ఒక గానసభకూడా ఏర్పాటు చేద్దాం. . . మా అమ్మగారు సంగీతం అంటే చెవి కోసుకుంటుంది. . . లయన్స్ క్లబ్బులో కచేరీ పెట్టించి ఒక బిరుదుకూడా ఇప్పిద్దాం. . ."

"యస్ సార్. . . తమరు చాలా సరసులనీ, రసజ్ఞులనీ, కళాకారులని ప్రోత్సహిస్తారని అప్పుడే. వాళ్ళ చెవిన వేశా సార్. . ."

"వెరీ గుడ్. . . అనవసరంగా శ్రమ పడి రాస్తూ కూర్చుని, ఆరోగ్యం పాడు చేసుకో వద్దని సలహా ఇవ్వు. . . కవిగారి కలాన్ని, గాయకుని గారి గాత్రాన్ని పదును పెట్టుకోమను. . . నేను కాంపు పోతున్నా. వచ్చాక రెండు సభలూ ఏర్పాటు చేస్తానని చెప్పు. . లేనిపోనివన్నీ వ్రాసి మనల్ని బాధించవద్దని చెప్పు. . . వాళ్ళను సుఖపడి మనల్ని సుఖపడనీయమను."

"యస్ సార్."

'వాళ్ళ ఖర్చులకి సరిపడ డబ్బుందా? వాళ్ళకు ఏది ఎప్పుడు కావలిస్తే అది వెంటనే ఇవ్వు. . . ఇదిగో ఈ డబ్బు అంతవరకు ఉంచు. . . ఇంకా కావలిస్తే సూర్యం దగ్గర అప్పు తీసుకో. . . కాంపు నుంచి రాగానే ఇస్తాను." అని డబ్బు ఇచ్చారు దొరగారు.

భజగోవిందం డబ్బు అందుకుని జేబులో ఉంచాడు.

"సార్ సెలవు" అనేసి భజగోవిందం ఆఫీసుకి వచ్చేశాడు.

ఆఫీసుకి వచ్చేసరికి ఇనస్పెక్షను సూపర్నెంట్లు ఇద్దరూ జాయింటుగా మండి పోతున్నారు. భజగోవిందం భయపడి రెండు చేతులు బాగా జోడించి నమస్కారబాణాలు అతి అర్జంటుగా వర్షించాడు. . .

# విశ్వ ప్రయత్నం

భగవాన్
అచంచల విశ్వాసం
అకుంఠిత దీక్ష
అనుక్షణ ధ్యానం
అపూర్వమైన మనోబలం
అఖండ తపస్సు
నీ అనురాగామృత ప్రవాహములు!

భగవాన్
ఈ క్షణం అతిమధురం
ఈ నిమిషం ఆనంద సంభరితం
ఈ గానం నీ మనోహర విన్యాసం
ఈ కవిత నీమౌనంలో ప్రణవం
ఈ ఉదయం నిద్రనుండి మేలుకొన్నాను
ఈ అక్షరలక్షలను సమర్పిస్తున్నాను.

భగవాన్
నీ సౌందర్యార్చనే నా నిత్య జీవితం
నీ పాదాల జాడలే నిరంతరం దారిచూపే దివ్యజ్యోతులు
నీ పర్వతాన్ని అధిరోహిస్తూనే ఉన్నాను
నీ కొండ నింగిని పొడిచి ఎదుగుతూనే ఉన్నది
నీ శిఖరాంచలాలలో తిరుగుతూనే ఉన్నాను
నీ స్థానాన్ని అందుకోలేక పోతున్నాను.

.. కె. సభా

"ఏమప్పా. . ఎటు సెక్క్సేన్ని. . . ఫైళ్ళు ఏవి. . ." అన్నాడు షణ్ముగం సూపర్నెంటు.

"మా వాళ్ళు ఇవ్వలా? ? ?" భజగోవిందం ఎదురు ప్రశ్న.

"ఇస్తే అడగటం కర్మ, ఏం, బ్రదరూ" రోషయ్య శాస్త్రి కోపంగా అడిగాడు.

"అయ్యల్లారా, బాబుల్లారా, నాయన్లారా సారూ . . . మీాకు ఏ ఫైళ్ళు కావలిస్తే అవి ఇచ్చేస్తా. . చెప్పండి. . ."

"ఇదిగో. . ఈ లిస్టు ప్రకారం అర్జంటుగా కావాలి" ఇద్దరు సూపర్నెంట్లు కుండ బద్దలు కొట్టినట్లు చెప్పారు.

చెప్పకపోతే చస్తారా?

ఎప్పటికీ ఫైళ్ళివ్వడు. రిజిస్టర్లివ్వడు భజగోవిందం. అరచేతిలో స్వర్గం చూపించటంలో అఖండుడు భజగోవిందం.

సూపర్నెంట్లు అవులిస్తే పేసులు లెక్కెస్తున్నారు. భజగోవిందం ఆవలించటం మానేసి చిటికెలు వేస్తూ, అడిగిన రికార్డులన్నీ అర నిమిషంలో వర్షం కురి పిస్తున్నాడు. అన్నట్లుగానే వాళ్ళు అడిగినవి వర్షం కురిపించాడు.

వాళ్ళ చుట్టూ రికార్డులు పెంట పర్వతాల్లా ఉన్నాయి.

"ఏమప్పా స్టేటుమెంటులు ఇవ్వలేదు. . . మాకు టయం అయిపోతూంది. . ." షణ్ముగం విచారం వ్యక్తం చేశాడు.

"ఇస్తా సార్ అవికూడా. ." భజగోవిందం జవాబు.

"మూాడు రోజుల ఇన్స్పెక్షనులో రోజున్నర పిడిపించి మిటాయిలా రికార్డులు ఇచ్చావు. బ్రదర్ . . ఇట్లా చేస్తే మేము ఎప్పుడు ఇన్స్పెక్షన్ పూర్తి చేయగలం. . ." రోషయ్య శాస్త్రి అగ్గి అయిపోయాడు.

"ఆగ్రహం వద్దు కవిసార్వభౌమా. . ." భజగోవిందం బ్రతిమాలాడు.

రోషయ్యశాస్త్రి ఐసంయి "కాఫీ లేవీ?" అన్నాడు.

భజగోవిందం వైనతేయుడు కంటే వేగంగా వెళ్ళి జవాన్ని పంపించి కాఫీ గ్లాసా తెప్పించాడు.

"బ్రూ కాఫీ సార్, పుచ్చుకోండి. . యిది స్పెషల్ సార్. . ." అని అందించాడు.

"నాకు దా వెచ్చగా అక్కర్లేదప్పా" అంటూనే రెండు కప్పులు ఖాళీచేసి తాగేశాడు షణ్ముగం.

"బదులే. . . నాకు మూర్రం ఎప్పి సర్దయినా కావాల ఇది" అని శాస్త్రి రెండు కప్పులు పుచ్చు కున్నాడు.

కాఫీ పుచ్చుకోవడం అవగానే ఒక్కొక్క సూప ర్నెంటు ముందు రెండేసి సిగరెట్ పెట్టెలు ఉంచాడు భజగోవిందం. వక్కపొడి పంద గ్రాముల పొట్లాలు ఒక్కొక్కటి అందించాడు.

ఇద్దరూ పెళ్ళి కొడుకుల్లా మొగ మాట పడుతూ, లేస్తూ, పొట్లాలు విప్పి పొడి తీసుకుని నోట వేసుకుని, సిగిరెట్లు ముట్టించి రెండు దమ్ములు లాగి పనికి విజృంభించారు.

చకచక రాస్తున్నారు.

"కాఫీ బాగుందా?" భజగోవిందం డిస్టర్బెన్సు.

"ఒక మాదిరి. . ." గాయక సూపర్నెంటు జవాబు.

"ఎక్సలెంటుగా ఉంటే ఒక మాదిరా?" కవి సార్వభౌముడి ఖండన.

"నాన్దా దాని తాత లాంటి కాఫీ డ్రింక్ చేస్తూంటానప్పా. . ."

"నువ్వెప్పుడూ ఇట్లనే మాట్లాడుతూంటే ఎక్కడో తింటావు గట్టిగా" కవి వార్నింగ్.

"మాటలు దా జాగ్రత్తగా వదులు" షణ్ముగం ఎగిరాడు.

"అట్లనే అంటా బ్రదరూ. . . నువ్వు గీ పెట్టినా. అట్లనే మాట్లాడుతా ఎగిరితే కింద పడతావ్ బ్రదర్. . ." రోషయ్య శాస్త్రి బాణం వదిలాడు.

"నీకు ఇదా రోశం జాస్తి. . . తింటావ్ ఎక్కడో?"

"నువ్వు ఇక్కడే తింటావ్"

"టేక్ కేర్"

"యూ టేక్ కేర్"

"డోంటాక్. . ."

"డోంటాక్".

సీమ టపాకాయల్లా టపటప పేలాయి మాటలు. భజగోవిందం అద్దొచ్చి, వచ్చి, ఎప్పు ఇద్దరూ కలబడే అవకాశం తప్పించేశాడు.

బయటనుంచి పిలుపు హటాత్తుగా రాగానే భజగోవిందం మిత్ర రూపంలో ఉన్న శత్రువుల్ని వదిలేసి వెళ్ళాడు.

"నీతో రొంబ కష్టం రోశయ్యా. . ." షణ్ముగం బాధగా మూలిగాడు.

"నీతో రొంబన్నర కష్టం బ్రదర్. . ." శాస్త్రి దులిపేశాడు.

"మనందా ఇట్లా పోట్లాడుకుంటూంటే వాళ్ళు దా ఏమనుకుంటారు. . . మనం దా ఇన్స్పెక్షనుకు కలిసి వస్తిమి. . . ఇది రం కలిసుండా లప్పా."

"సరేలే, ఏదో నువు బ్రదర్. . . సంతలితే కలబడతావ్. . . కలబడితే పారిపోతావ్. . ." కాకు కాయ పడుపుగా అన్నాడు శాస్త్రి.

"నీందా ఫస్ట్ ఇంటే నువ్వుదా ఫైర్ అయి పోటున్నావ్"

"అది ఫస్ అంటే ఏమిటో నువ్వు దు బ్రదర్..."

"సరి దా. . ." షణ్ముగం.

"పదని. . ." రోషయ్య శాస్త్రి.

భజగోవిందం వచ్చి భోజనానికి పోదాం పద మన్నాడు. ఆలస్యం అవుతే భోజనం బాగుండదని తెగ చెప్పాడు. మనరాలు కెల్లి అవుతాయన్నాడు. ఆరోగ్యం చెడి పోతుందన్నాడు.

హాం మీాద గిరి పడినా హోటల్లో, భోజనం అయిపోయినా గంటయ్యేవరకు కదలమని భీష్మించు కుని కూర్చుని కళ్ళు జళ్ళు రుమాళ్ళతో సానపెట్టి ఫైళ్ళ మీాద పడ్డారు.

బరబర బరికేస్తున్నారు కాగితాల్ని.

పరపర నమిలేస్తున్నారు జర్దా కిళ్ళీలను.

ముసురు కాల్చేస్తున్నారు సిగిరెట్లని

స్పీడు స్పీడ్గా రాస్తున్నారు పేజీలు

భజగోవిందానికి చెమటలు పడుతన్నాయి.

భయంకరంగా ఏమిటి రాస్తున్నారు ఈ కవి, గాయకులు.

దేవుడా ఈ రాహు కేతువుల్ని మింగేయవా?

పార్వతీ పతి ఒక భూకంపం తెప్పించవా?

అయ్యప్పన్, ఒక సైక్లోన్ సృష్టించి ఈ రాబం దుల్ని తరిమి కొట్టవా?



# సపత్ మలామ్



తామర, గజ్జి, చిడుము
పాదములమీద మరియు వ్రేళ్ల మధ్య పగుళ్లను పోగొట్టుటకు దివ్యమైనది.

SAPAT & CO., BOMBAY 2.

ఏజంట్సు: ది ట్రేడ్ ప్రొమోటింగ్ కార్పొరేషన్.
అల్సీపేట, విజయవాడ—520010.


భక్తజన రక్షకుడైన భగవంతుడు భజగోవిందం ఆర్తనాదం విని మీద తిరుగుతూన్న చక్రాన్ని — (ఫాన్‌ని) హటాత్తుగా క్రింద పడేటట్టు చేశాడు.

ఆ ధ్వనికి షణ్ముగం, శేషయ్య శాస్త్రి అదిరి పోయేరు —

"భగవంతుడు దొడ్డవాడే ... కాబట్టే ఈ వెధవ సీల్కు ఫాను ప్రక్కన పడింది. లేకపోతే ఇన్స్పెక్షనులో టారున చచ్చి ఉండేవాళ్ళం...ఏం బ్రదర్" అన్నాడు భక్తి పారవశ్యంతో శాస్త్రి.

"ఆ, అయ్యప్పన్ అనుగ్రహం ... ఏమప్పా ఈ డొక్కు, బొక్కి ఫాన్ల క్రింద కూర్చునే పెట్టినారు" అన్నాడు షణ్ముగం.

భజగోవిందం సంతోషించి భోజనానికి తీసుకుపోయాడు ఇద్దర్నీ —

భోజనానంతరం రూంకి తీసుకు వెళ్ళి ఒక గంట చిన్న రెస్టు తీసుకోమని కోరి ఆఫీసుకు వచ్చాడు.

అరగంటయ్యేసరికి దొరగారు ఫోనులో పిల్చారు. క్యాంపు ఆగిపోయినట్లుంది. అనుకొని భజగోవిందం ఫోను అందుకున్నాడు.

"సార్! నమస్కారం .. సార్ ... సార్...ఆ ఆ... ఈ . ఈ ... లేదు సార్ .. ఏదో రాన్నున్నార్ సార్. హి ... హి .. హి ... ఆయువుపట్లు కొన్ని పట్టుకున్నారండి .. ఈ లోగా ఫాను క్రిందపడింది... నో సార్ ... చావలేదండి ... బల్లి చచ్చింది సార్ ... మనకేం భయం లేదంటారా ... కరెక్టు సార్ ... నన్నుకూడా భయపడ వద్దంటారా?? నే నెందుకు భయపడతాను సార్ ... తమరుండగా నాకేం భయం !! సార్ ... చా.. చా.. చ . .. చి. చిం చిత్తం ... చిత్తం ... చిత .. చిత ... తం ... తం నమస్కారం" భజగోవిందం ఫోను పెట్టేశాడు.

రూంలోంచి బయటికి వచ్చేసరికి ఇద్దరు సూపర్నెంటుల్లా ట్రిమ్‌గా వచ్చేశారు. అర్జంటుగా వచ్చేశారని రెస్టు లేకపోతే ఆరోగ్యం దెబ్బ తినేస్తుందని భజగోవిందం వాపోయాడు.

ఇద్దర్ని సుఖాసీనులు చేసి కాఫీ, టిఫిన్లు తెప్పించి ఇచ్చేడు. సిగిరెట్టు పెట్టెలు రెండేసి ఎదురుగా పెట్టాడు. రఫీక్‌లాల్ వక్కపొడి వంద గ్రాముల పాకెట్లు చెరొకటి అందించాడు.

రాయడం వాళ్ళు ప్రారంభించేరు ... సాయంకాలం నాలుగు అయ్యే సరికి దొరగారి ఆయువుపట్లన్నీ పట్టుకున్నారు ... వక్కపొడి వందగ్రాములు భోంచేసి, అరడజను పెట్టెల సిగిరెట్లు కాల్చేసి, ఎర్రని కళ్ళద్దాల్లోంచి కైపు చేస్తూన్న రీటాని చూస్తూ లోలోపల సంతోషంలో ఉబ్బి తబ్బిబ్బై పోతున్నారు సూపర్నెంటుల్లా.

"రీటాకుమారా..." శాస్త్రి జిజ్ఞాస ఇంతలో దొరగారు అనుకోకుండా ఆఫీసుకు వచ్చేరు. భజగోవిందం పరుగెత్తేడు.

"ఏం ఎలా ఉంది ఇన్‌స్పెక్షన్ ..." పులిలా గాండ్రించేడు దొరగారు.

"సూపర్నెంటుల్లా ఇద్దరూ రాక్షస ముండా కొడుకులండి. తొరగి వాడేస్తున్నారు సార్! చేతులు పట్టుకున్నా ..." అంటూ ఉంగరాల వ్రేళ్ళు తెగ పిసుక్కుం


# మీకు గుర్తులేదా?

## పళ్లు, చిగుళ్ల ప్రపంచంలో ఒక కొత్త అద్భుతం

## ఫ్లోరైడ్‌తో ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్

ఫ్లోరైడ్‌యుక్త ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్ నిజంగా అద్భుతమైన టూత్ పౌడర్. ఇది ఆధునికమైనది, నురుగు నిచ్చేది, మెత్తటిది మరియు మృదువైనది. నియమానుసారం దీన్ని ఉపయోగించడం వల్ల పళ్లకు పరిశుభ్రత, చిగుళ్లకు మాలిష్ లభిస్తుంది. దాని ఫలితం గట్టి పళ్లు, ఆరోగ్యమైన చిగుళ్లు!

ఫోర్‌హెన్స్ టూత్ పౌడర్‌ను నియమానుసారం ఉపయోగిస్తే పళ్లు, చిగుళ్ల బాధలు ఉండవు. దంత వైద్యుడు సృష్టించిన ఫోర్‌హెన్స్ టూత్ పేస్ట్ ఉత్పత్తి దారులే దీనిని కూడా ఇప్పుడు తయారు చేశారు.




150 గ్రా., 90 గ్రా., 45 గ్రా. డబ్బాలలో లభిస్తుంది.

అన్నాడు భజగోవిందం.

"రాస్కెల్సు, గూస్కెల్సు, మప్పు, గప్పు, రోగ్సు గాప్సు, క్రింబటర్సు, గింబటర్సు"— అంటూ సీలింగ్ ఎగిరిపోయేటట్లు ఇంగ్లీషులోనే తిట్టసాగేరు దొరగారు.

ఆ తిట్లు ఆఫీసులోని మేడగుల్నీ—హైదరాబాద్ వాళ్ళనో తెలియక అందరూ తికమక పడిపోతూ, లేస్తూ—వాళ్ళు పడిపోతూ, కూర్చుంటూ, వణికిపోయి, వణికి వచ్చి తుఫానులో చిక్కుకున్న మేకల్లా ఉన్నారు—దొరగారు మూడు పోర్సుల మీద ఉండడం చేత వారిని చూడ శక్యం కాకుండా ఉంది—ఉపన్యాసం ప్రారంభించారు ఎక్సైటింపోరుగా.

రాయటం. . .తినటం. ..

తినటం. . .రాయటం. . .

తినితిని రాయటం. . . పిసికి పిసికి చంపటం..

భజగోవిందం. . భజగోవిందం. . .భజగోవిందం. . .

వెధవన్నర వెధవ సదువులు.

తిన్న వెధవలు రాయరు. . .

రాసిన వెధవలు తినలేరు.

వెధవలి చర్మం ఒలిచేస్తా. . .ఎముకలు ఏకేస్తా... భామికలు పొడిచేస్తా మెడకాయలు పిసికికేస్తా. . .

సూపర్నెంటుల్లు చేవిలో ఈ ఉపన్యాసం పడి, దొరగారి దర్శనార్థం వచ్చి నమస్కరించేరు.

"కూర్చోండి. . .ఎలా ఉంది ఇన్‌స్పెక్షన్" దొరగారడిగారు బోనులో నుంచున్న ముద్దాయినడిగినట్లు—

"అంతా మామూలే సార్. . .నతింగ్ స్పెషల్" అన్నారు ఇద్దరు సూపర్నెంటులు ఏక కంటంతో.

"ఐసీ. . .మా భజగోవిందం ఎందుకు బెదిరిపోతున్నాడబ్బా" దొరగారు ఆశ్చర్యపడ్డారు పోర్సు మీంచే. . .

సూపర్నెంటుల్లు పడిన దొరగారిని లేవదీసి స్థిమితపెట్టేరు.

"భజగోవిందం పరమ కంగారు మనిషి సార్" రోషయ్య శాస్త్రి అన్నాడు.

"యస్ సార్. . .మేం దా వచ్చినాక ఏదో రాసేసి పోవాలసార్. . అంతా రొటీన్. . నతింగ్ స్పెషల్. . ఆహా. . "అన్నాడు షణ్ముగం.

"రాసుకోండి దేనికి మీరు వచ్చేరు. . ఆ పని చేసుకుపోండి. . అన్నారు దొరగారు.

ఆ మాటలు కోపంతో అన్నారో పోర్సు రైడింగులో అన్నారో అర్థం కాక ఇద్దరూ కొంచెం కంగారు పడ్డారు.

"ఇందులో కవిగా రెవరు?" దొరగారి ప్రశ్న.

"నేనే సార్ ..." శాస్త్రి అతి ఉత్సాహంగా బోర విరుచుకున్నాడు.

"వెరీ వెరీ గ్లాడ్. కవిత్వం అంటే జ్వలంత ఇష్టం నాకు. . చిన్నప్పుడు చిన్న చిన్న గేయాలు రాసేవాణ్ణి."

"అలాగా సార్. . ఇప్పుడేమయినా రాస్తున్నారా? శాస్త్రి ప్రశ్నించాడు.

"టయిమేదీ?"

"నేను సార్. . చందో బద్ధ కవిత్వం, చందో రహిత కవిత్వం, వచన కవిత్వం. . దిగంబర కవిత్వం. గభందర కవిత్వం. . అటువుగా చెప్పగలనండి."

అన్నాడు రోషయ్య.

"భందర కవిత్వం పేరు వినలేదా. ." దొరగారి ప్రశ్న.

"పేరు వినడానికి అది కూనావస్థలో ఉన్నదండి. అది నా సృష్టండి. . ఆ కవిత్వం వీధి మనిషికి అతి అందుబాటులో ఉండేట్టు అతి వాస్తవికతతో అలారారుతూ ముద్దొస్తూంటుందండి. ."

"ఐసీ. ."

"ఈ కవిత్వం స్వదేశీ, విదేశీ భాషల్లోని పదాలు. అంటే తెలుగు, తమిళం, కన్నడం, ఉర్దూ, హిందీ, బెంగాలీ, ఇంగ్లీషు, ఫ్రెంచి జర్మని ఎట్‌సెట్రా భాషల్లోని పదాలు స్వేచ్ఛగా ఈ కవితలో విహరించ వచ్చునండి. . ఈ కవిత్వం రాయలేనివారంటూ అర్థం కానివాడంటూ ఉండడండి. . .నవ సమాజంలో ఈ కవిత్వమే యదార్థమైన ప్రజా కవిత్వం. . .సామ్యవాద కవిత్వం. . నా ఈ భందర కవిత్వం వినిపించమని శెలవా? . . ." అని శెలవు కోసం కాచుకున్నాడు రోషయ్య.

"నో. . నో. . నో. . నేను చాలా టైర్ అయిపోయాను. మీ ఇన్‌స్పెక్షన్ టయిం చాలా అయిపోయిందిది. . .కవిత్వం క్రింద ఆ టైమ్‌ని దుబారా చేయటం రూల్స్‌కి వ్యతిరేకం. . మీరేం బాధ పడకండి కవిగారూ, వినలేదని. ."

"మీ వంటి రసజ్ఞ శిఖరాలు దొరికినప్పుడే నా భందర కవిత్వం ఉప్పొంగుతుంది. మనసు కాయ దొరగ్గానే తద్దినం పెట్టాలి అని పెద్దల వచనం. ఈ ఇన్‌స్పెక్షన్లు ఎప్పుడూ ఉండే చచ్చేవే సార్." ఇదిగో మచ్చుకు కొంచెం గభందర కవిత్వం వినిపిస్తా..

"వద్దొద్దు. . ."

"పోనీ కోడి పకోడీల్లాంటి రెండు కంద పద్యాలు, బొబ్బట్లలాంటి రెండు సీస పద్యాలు వినావినాడే ఆశువుగా చెబుతాను. . అనుజ్ఞ ఇవ్వించాలి మీరు తురగం మీద శ్రీకృష్ణదేవరాయల్లా ఉన్నారు. ."

"వెరీవెరీ గ్లాడ్. . .మీకో సన్మాన సభ ఏర్పాటు చేస్తే అప్పుడు మీ బహుముఖ ప్రజ్ఞ ప్రదర్శించవచ్చు. ."

"పోనీ అట్లాగే చేస్తా సార్. ." సంతోషంతో చాప చుట్టుకుపోయాడు శాస్త్రి. .

"గాయకులు మీరా. . ."

"అవునా సార్. ." షణ్ముగం గొంతు ముడి ఒకసారి సవరించుకున్నాడు.

"సంగీతం అంటే నాకు చాలా ఇష్టం. ." దొరగారు టినిగా అన్నారు.

"నేను ధన్యుణ్ణి సార్. . . శిరోర్వేత్తి పశు ర్వేత్తి. . సంగీతంలో పంటలు పండిస్తున్నా సార్. . నేనుదా సార్ వీణ వాయిస్తా—ఫిడేల్ వాయిస్తా. . . మద్దెల వాయిస్తా. . . హార్మోనింగ్ వాయిస్తా. . ."

"అబ్బ చాలాచాలా వాయిస్తావే. . సాంబా రిఫ్లీ. . ఉప్మా పెసరట్. . పూరీ కూరా కూడా వాయించగలనని చెప్పు బ్రదర్. ." శాస్త్రి ప్రోత్సహించేడు కోపంగా.

"నాన్‌దా వాయించడమే కాదప్పా. . .కర్ణాటక సంగీతం పాడతా. . .చిన్నప్పుడే ఆలిండియా రేడియో వాళ్ళు. సౌరులో నాకు దా ఫస్ట్ ఇచ్చేరు గాత్రానికి. . ఆ మధ్య రవీంద్ర భారతిలో పెద్ద


చదవండి! చదివించండి!!
బాలభారతి
ఎక్కువ పేజీలు, అనుబంధ నవల కలిగిన పిల్లల మాస పత్రిక. వెల రూ.1·25
సంపాదకుడు: వి.వి.నరసింహారావు
సహకార సంపాదకుడు: శశిభూషణ్
ఏజన్సీ వివరాలకు:
బాలభారతి
పోస్టుబాక్సు నెం 2645. మద్రాసు-600024

చర్మాన్ని తెల్లబరిచే ప్రత్యేక మైనది
చర్మవైద్యులు మరియు సౌందర్యసలహాదారులచే ఆమోదించబడింది
అందంగా, తెల్లగా, కోమలంగా ఉండాలని మీరు కలలుకనే మృదు చర్మన్ని పొందండి. ఫ్లోరోజోన్ లోని తెల్లపరిచే నిగూఢ రహస్యాలు పైపై మెరుపు కలిగిస్తాయి తగ్గపరుస్తుంది. చర్మపోషకం మరియు టానిక్, ఫ్లోరోజోన్ మొటిమలకి, ముడుతలు, మచ్చలను మాఫీ చేసి జారిపోయిన చర్మాన్ని దివ్యరూపం కలిపిస్తుంది.

ఫ్లోరోజోన్
కాన్సంట్రేటెడ్ క్రీమ్ & లోషన్
హైజనిక్ రీసెర్చి ఇనిస్టిట్యూట్
పోస్ట్ బాక్స్ 1192, బొంబాయి 400 001
ప్రముఖ కెమిస్టులు & దుకాణాలలో లభిస్తుంది
National-259-Tel

శ్రీస్వదేశీ
అందానికి ఆనందానికి
ఆభరణములు
22 క్యా. బంగారు కవరింగ్ చేయబడినవి.

శ్రీస్వదేశీ గోల్డు కవరింగ్ వర్క్సు
H.O.: చిలకలపూడి R.S. మచిలీపట్నం-2.

ప్రోగ్రాం ఇస్తేనే సార్.. బాలమురళీ, నేదునూరి సాలా మెచ్చినార సార్" అన్నాడు షణ్ముగం.

"మీ గాన సభ ఒకటి విధిగా పెట్టిస్తా.." దొరగారు అభయ హస్తం చూపించారు—

"థ్యాంక్యూసార్.." షణ్ముగం మహానందం పొందాడు—

"భజగోవిందాన్ని పిలిచి లయన్సు క్లబ్బులో ఎల్లుండి ఆదివారం ఉదయం తొమ్మిదింటికి కవితా గోష్ఠి, సాయంత్రం ఆరున్నరకి గాన సభ ఏర్పాటు చేయమని నేను చెప్పానని విటల్‌గారితో చెప్పు... వీరిద్దరికి ఏది కావలిస్తే అది ఏరేంజి చేసి మన ఆఫీసుకి మాట తేవద్దు.. అర్థం అయిందా?" అని కుడి కనుబొమ పైకి ఎత్తారు.

ఆ సిగ్నలు అందుకొని భజగోవిందం "చిత్తం సార్.. అన్నీ సక్రమంగా జరిపించేస్తా సార్..." అన్నాడు.

"మా ఆఫీసు మీద ఇప్పటి వరకు అన్నీ ఇన్స్పెక్షన్ల రిపోర్టులూ ఎక్సలెంట్లే.." అన్నారు దొరవారు లేచి నుంచుని.

"ఇప్పుడూ ఎక్సలెంట్ రిపోర్టే సార్. మాకా మాత్రం తెలియదా..." అన్నాడు శాస్త్రీజీ..

"ఆవా సార్.." అన్నాడు అతి అయిష్టంగా దొరవారు లయన్సు క్లబ్బుకు వెళ్ళిపోయారు టీవిగా..

సూపరింటెండెంట్లని వేంటేసుకుని బజారుకు పోదా మని రికార్డులు సర్దుతున్నాడు భజగోవిందం.

రోషయ్యశాస్త్రి భజగోవిందాన్ని పిలిచి "బ్రదర్.. మా షణ్ముగం నాలిక పిడచ కట్టుకు పోయిందట.." అన్నాడు.

"ఏం సార్" అన్నాడు భజగోవిందం.

"ఏం లేదు బ్రదర్.. షణ్ముగం నాన్ వెజిటేరియన్ భోజనానికి వాచిపోయాడు... నీతో చెప్పడానికి సిగ్గు పడుతున్నాడు.."

"ఓస్... దీనికింత మొహమాటమా?.. మీరిద్దరూ వెజిటేరియన్లు అన్నారని క్లాస్ వన్ వెజిటేరియన్ హోటల్లో ఏరేంజి చేశా.."

"కరెక్టే... ఇంటి దగ్గర వెజిటేరియన్సుమి క్యాంపుల్లో నాన్‌వెజిటేరియన్సుమి.." షణ్ముగం జవాబు.

"రోషయ్య శాస్త్రిగారు కూడా ఉభయచర మేనా?" అన్నాడు భజగోవిందం.

"ఆవా.. ఇద్దరికీ నాన్ వెజిటేరియన్ భోజనం ఏరేంజా చేయించు..."

"ఈ రాత్రికే ఏరేంజా చేస్తా..." భజగోవిందం చెప్పాడు.

"చూడు బ్రదర్.. నువ్వు తమ్ముడి వంటి వాడివి.. నీకు మరో కోర్కె చెప్పి నెరవేర్చుకోవాలని ఉంది.. చెప్పనా" అన్నాడు శాస్త్రి.

"చెప్పండి?" భజగోవిందం పెర్మిషను ఇచ్చాడు.

"మాకు మందు అలవాటుంది బ్రదర్.."

భజగోవిందం ఆశ్చర్యచకితుడై 'మందు అంటే' అన్నాడు.

"వొడ్కా బ్రదర్" అన్నాడు బొటన వేలు నోటి వైపు చూపించి శాస్త్రీజీ.

"ఆవా, బ్రదర్.." అన్నాడు షణ్ముగం.

"మీరిద్దరూ జపతపాలు చేస్తూ, మంత్రాలు చదువుతారంటే చాలా నైష్ఠికులనుకున్నా.." భజగోవిందం అన్నాడు.

"మందుకీ, మంత్రాలకీ సంబంధం లేదు... మంత్రం బాగా పఠించాలంటే మందు చాలా అవసరం.. అర్థం అయిందా బ్రదర్.. రోజూ మందు పోయించాలి" అన్నాడు రోషయ్య శాస్త్రి.

భజగోవిందం "ఈ రాత్రికే ఏరేంజి చేస్తాను" అన్నాడు.

"థాంక్యూ" అన్నారు ఇద్దరు సూపరింటెండెంట్లు.

"ఇంకా ఏం కావాలో ఇప్పుడే అడగండి మొహమాటం పడక" అన్నాడు తొండం లేని వినాయకుడిలా ఆజానుబాహుడా.


ఇద్దరూ పసిపిల్లలా అయిపోయారు.. సంతోషంతో చుట్టుకు పోయారు. చెప్పడం ఉపక్రమించారు.


"పెతిక సిగరెట్ పెట్టెలు."

"నాకుదా పెద్ద డబ్బా ఆవు నెయ్యి.."

"పది ఎక్కపోడి పొట్లాలు పెద్ద సైజువి..."

"పళ్యం టిన్నులు ఆరు."






భజగోవిందం ఇద్దర్నీ ఒకసారి చూసి, వాలుసు తెల్ల కాగితాలు తీసి "ఇప్పుడు చెప్పండి సార్.." అన్నాడు.

"రామకో బ్రదర్. ."

"ఆనంద వికటన్."

"ఇలస్ట్రేటెడ్ వీక్లీ. ."

"స్టార్‌డస్టు. . ."

"హిందూ. ."

". . . . . ."

"ఆయిల్ స్ప్రే ఆరు. . ."

"నాకు దా మూడు"

"ఫారిన్ బ్లేడ్స్ డజను పాకెట్లు"

"నాకు దా ఒక డజను. . ."

"నాకు దా నాకుదా, నాకుదా అంటూంటే వెనకాలలే నాకు తెగ చిర్రెత్తుతుంది బ్రదర్. . . నీకు చెప్పడం రాదా?. ."

"రొంబ శాతం అప్పా. . . సరఫ్ పాకెట్లు బిగ్ సైజువి అయిదు."

"సింథాల్ సోపులు ఆరు. . ."

"హెయిరాయిల్సు నాలుగు."

"సెంటు బాటిల్సు మూడు. . ."

"లుంగీలు గళ్ళవి నాలుగు."

"బనియన్లు చేతులవి ఒక అర డజను."

"రుమాళ్ళు డజను. . ."

"ఒక లెదర్ సూట్‌కేసు."

"ఒక గోల్డు రింగు. . ."

"అదిదా అడక్కూడదప్పా. . ." షణ్ముగం కలిరించు.

"లెదర్ సూటుకేసు అడగొచ్చా. . ." శాస్త్రీజీ ఎదురు ప్రశ్న.

"ఎన్నప్పా. . . రీజనబుల్‌గా ఉండాల మనం."

"నువ్వా నాకు చెప్పేది. . . నీ ఏడుపు నీవు ఏడువ్ బ్రదర్."

"నాన్‌సెన్స్. . ."

"పూలిష్"

"షటప్"

"షటప్"

"నరికేస్తా."

"చంపేస్తా"

ఇద్దర్నీ విడదీసి "లిస్టు అయిపోయిందా" అన్నాడు భజగోవిందం. అప్పటికి చీకట్లు కమ్మాయ్. . . . సిగిరెట్లు ముట్టించి బజారుకు వెళ్ళారు ఒక ఫ్యాన్సీ షాపులో దూరారు. అక్కడ రీటా ఏదో కొంటూంది. సూపర్నెంట్లు ఆమె దగ్గరకు వెళ్ళి కుశల ప్రశ్నలు వేశారు. చీకట్లో ఒంటరిగా వచ్చిందనుకుని సహాయ కార్యక్రమానికి నడుం కట్టపోయారు. కొన్ని వస్తువుల ధర భజగోవిందం చేత బలవంతాన ఇప్పించారు. . . సింగిల్‌గా ఉన్నట్లుందన్నాడు శాస్త్రి. . . సింపుల్‌గా నవ్విన రీటాని చూస్తూంటే ఇద్దరికీ చొరవ ఎక్కువయిపోయింది. ఇనస్పెక్షను పార్టీని ఇంటికి ఆహ్వానించాలని కోరారు. రీటాని. . . గభందం కవిత్వం వినిపిస్తానన్నాడు. కవిగారు. . . జయదేవుడి అష్టపదులు వినిపిస్తానన్నాడు గాయకుడు. . . ప్లీజ్ పీజా అన్నారు పక్కనుంచి గొలాయిత్ లాంటి బ్లడీ ఫెలో వచ్చి కవిని, గాయకుణ్ణి కాల రుద్దుకున్నాడు. ఇద్దరూ కోడి పిల్లల్లా గిజగిజ తన్నుకుంటూంటే "బావా, వాళ్ళు మా ఆఫీసు సూపర్నెంట్లు. . . వదిలేయ్ అంది రీటా. . .

"సారీ సారీ" అన్నాడు గొలాయిత్.

"రీసా, నీదా. పాదా. . ." అనేసి పరుగు పెట్టి వంత వేగంగా పడిచి, నాన్‌వెజిటేరియన్ హోటల్లో దూరేశారు భజగోవిందాన్ని ముందుంచుకుని.

సినిమా చూసుకుని వస్తాం. . . భోజనం ఉంచమని చెప్పాడు భజగోవిందం. ఇప్పుడు సినిమా వద్దన్నారు. . . భోజనమే కావాలన్నారు. పీకల మొయ్యా పెట్టించాడు రకరకాల నాన్‌వెజిటేరియన్ డిషెస్‌తో భోజనం. రూమ్‌కి వెళ్ళగానే విస్కీ బాటిల్సు తెప్పించి ముందుంచాడు భజగోవిందం. . .గ్లాసులు పెట్టించాడు. మసాలా జీడిపప్పు తెప్పించాడు...సూపర్నెంట్లు తెగ పొంగి పోయి లుంగీలు బనీన్లు ధరించారు. ఒక అరగంట గానా భజానా సాగించారు. కవిగారు భజగోవిందం మీద రెండు కందపద్యాలు ఒక సీసపద్యం చెప్పి ఒక గ్లాసుడు నోట్లో పోసుకున్నాడు... షణ్ముగం త్యాగయ్య కీర్తన పాడుతూ అనుపానంగా రెండు మూడు గ్లాసులు పుచ్చుకున్నాడు. . .భజగోవిందం జభగోవిందం అయ్యాడు. . . కవి గాయకులు సీసాలు ఖాళీ చేసి భజగోవిందం కాళ్ళ దగ్గర శిరస్సు పెట్టబోయేసరికి భజగోవిందం పక్కకు తప్పుకున్నాడు. బూతులు తిట్టుకోవడం ప్రారంభించారు. . . లుంగీలు వదిలేశారు. భజగోవిందం తలుపులు దగ్గర వేసి వెళ్ళిపోయాడు.

* * *

ఆఖరి రోజు ఇనస్పెక్షను. చాలా హడావిడిగా ఉంది.

"రాత్రి బాగా నిద్ర పట్టిందా." భజగోవిందం మరునాటి కుశల ప్రశ్న.

"ఆవూ... వండర్‌ఫుల్‌గా పట్టిందప్పా."

"అంతా బాగానే గడిచింది కాని పరుసుల్లో డబ్బు ఎవడో కొట్టేశాడు బ్రదర్. ." రామూ్త రోషయ్య శాస్త్రి గోలెత్తాడు.

"చప్తిమి అప్పా. . . దుడ్డు పోతే పోంబట్టువప్పా. . . ఏమంటావ్."

"చాలా కష్టమే డబ్బు పోతే. . ." భజగోవిందం విచారం వ్యక్తం చేశాడు.

రోషయ్య భజగోవిందాన్ని పిలిచి అప్పుడే దొరికిన రెండు ఆటంబాంబు లాంటి పాయింట్లను చూపించాడు. భజగోవిందానికి మతి పోయి ముచ్చెమటలు పట్టాయి. తన పిలక వాళ్ళకి దొరికిందని గిజగిజ కొట్టుకున్నాడు.

"చాలా ఇర్రెగ్యులారిటీస్ ఉన్నాయప్పా... మేం రాయక తప్పదప్పా. . ."

భజగోవిందం రెండు చేతులు జోడించి "మీరు ఏమయినా సరే, ఈ పాయింట్లు వ్రాయడానికి వీల్లేదు సార్. . ." అని బతిమాలాడు. కళ్ళ నీళ్ళు పెట్టాడు అందులో తను ఇరుక్కున్నానన్నాడు. . .

"భయపడకు బ్రదర్. . . నే మున్నానుగా. . . రోషయ్య అభయం

"థాంక్యూ సార్. . ."

"చూడూ. . . హైదరాబాద్ వెళ్ళగానే నీకు పంపించేస్తా మనీ ఆర్డరు. . . ఒక వంద అప్పు కావాలి. . ." శాస్త్రి కోరాడు.

"నా క్కూడా ఒక వంద అప్పు దా కావాలి. . టి. ఎమ్. ఒ. పంపుతా. . ." భజగోవిందం ఇద్దరికీ చెరో పచ్చ కాయితం ఇచ్చాడు. తన్ను ఎలా అయినా రక్షించాలి అన్నాడు. పిల్లల వాణ్ణి అన్నాడు. ఇవి చేతులు కావు. కాళ్ళన్నాడు. ప్రమోషన్ లిస్టులో తన పేరు మీద ఉందన్నాడు.

"డ్యూటీ మాటేమిటప్పా? ఇనస్పెక్షను దేనికి వచ్చినట్లప్పా. . .?"

"తినటానికి బ్రదర్. . ." అని ఆటంబాంబు పేలినంతగా నవ్వుకున్నాడు శాస్త్రి.

"నీ కంతా నవ్వులాటగా ఉందప్పా. ఇది చాలా సీరియస్‌పాయింటు. . . రేపు మన నెక్కుకి వస్తుందప్పా. . ."

"నెక్కో, కాలో తరవాత చూద్దాం. . . భజగోవిందం నువ్వు ఏం భయపడవయ్యా. . ."

భజగోవిందంకు ఫోసు వచ్చింది అలా వెళ్ళాడు.

"బ్రదరూ. అతని ముఖం మీదే అలా అంటే

ఉచితం! ఉచితం !!

తెల్లమచ్చలు

అన్ని రకాల మచ్చలను, ఎరుపు రంగును మా ప్రఖ్యాత మందు అయిదు రోజులలో మార్చును. త్వరలోనే చర్మము మామూలు రంగు పొందును. ప్రచారము నిమిత్తము ఒక సీసా మందు ఉచితంగా పంపబడును. వెంటనే వ్రాయండి. వివరాలకు:

BHARAT AYURVEDASHRAM,
P.O. Katri Sarai (Gava)

మీకు బేబి/బాబు కావాలా!



ఆపరేషన్, ఇతర వైద్య చికిత్సలచే నిరాశ చెందిన సోదరీమణులు అనేకులు మా సలహాలచే సంతానవతులయి ఇచ్చిన యోగ్యతా పత్రములు కలవు. స్త్రీ పురుష వంధ్యాదోష నివారణ నిపుణులు. ఉచిత వివరములకు

శ్రీ నాగార్జున మూలిక కుటీరం
రైల్వేస్టేషను వద్ద, రామాలయం వీధి,
తెనాలి - 2.




ఆంధ్ర ప్రదేశ్‌లో ఏజన్సీలు
ఇవ్వబడుచున్నవి

ఎలా?. . . నువ్వు రాసేది ఉంటే స్టేటుగా రాసేయి. . . ఈ ఏబి సిటీ దేనికి. . . నేను అదే చేస్తా. మన పని మనది. . . వాళ్ళ పని వాళ్ళది. . .

"ఆమా. . . వాన్దా తెలివి తక్కువ ముండా కొడుకు వప్పా. . . చెప్పకుండా రాసేస్తే ఉప్పు దున్నట్టు. . . ఆడికి సెప్పటం రొంబా తప్పప్పా. . .

"ఆపవయ్యా బ్రదర్ అంతటితో. . . రాత్రి ప్రోగ్రామ్ చెప్పమంటావా భజగోవిందంతో. . . ఇవాళ ఆఖరి రోజుగా. . ."

"ఆమా. . . ఈ ఛాన్సు వదలద్దు అప్పా. . సెప్పు రాత్రి ప్రోగ్రామ్. . ." భజగోవిందం వాళ్ళ సంభాషణ అంతా విని గుండె కొట్టుకున్నాడు. ఇద్దర్నీ రెండు పాములతో పోల్చాడు. . సరసరాప పిశాచాలతో పోల్చాడు. . . కరటక దమనకులతో పోల్చాడు. వెళ్ళి తన సీటులో కూచున్నాడు, తల పట్టుకున్నాడు. గుండెలు పట్టుకున్నాడు. సూపర్నెంట్లు భజగోవిందాన్ని నాలుగు అయిదు సార్లు పిలిచారు. టైపిస్టు రీటా దగ్గరకు వెళ్ళాడు ఒంటరిగా కూచుందని షణ్ముగం. . . శాస్త్రి కాగితాలు అలా పడేసి అవలీలగా తనూ వెళ్ళాడు. ఆమె దగ్గరున్న కొట్టవలసిన కాగితాలను ఇద్దరూ నే నంటే నే నని కొడతామని పోట్లాడుకుని సగం సగం పంచుకున్నారు. . . హైదరాబాదు వచ్చి నప్పుడు వాళ్ళ ఇళ్ళకు రాక తప్పదని ఎడ్రసులు ఇచ్చారు. రీటా ఫ్లవరు అన్నాడు ఒకడు రీటా నాటీ అన్నాడు ఒకడు బ్యూటీ అన్నాడు శాస్త్రి బలవన్నాడు రెండో సూపర్నెంటు.

"షటప్" అని ఒకటిచ్చింది వేడిగా టిప్పా. . .

శాస్త్రి భజగోవిందం కేసి పరుగెత్తాడు. షణ్ముగం రీటా హస్త స్పర్శకు పులకితగాత్రుడై బుగ్గ తడుముకుంటూ శాస్త్రిని వెంబడించాడు. రాకెట్‌లా.

"భజగోవిందం బ్రదరూ. . కోపం వచ్చిందా మాపై" శాస్త్రి అడిగాడు.

"నాకుదా అవమానంగా ఉందప్పా. . . బుగ్గ తడుముకుంటూ అన్నాడు షణ్ముగం.

"ఛ. ఛా. . . ఛి ఛీ. . థు థూ. . విరా విరాది . . నాకా. . . కోపమా' అన్నాడు భజగోవిందం.

"వెరీ గ్లాడ్. శంకరాచార్యుల వంటి మహానుభావుడే 'భజగోవిందం' అని ఉపదేశం చేశాడు. "శాస్త్రి కితకితలు.

'ఆహా. . . నేను దానికి అగ్రీ. . ."

"ఏమిటిలా వచ్చారు సార్స్. . ." భజగోవిందం అడిగాడు.

"ఇనస్పెక్షను అయిపోయిందప్పా. . ."

'అయిపోయిందా? . . . ఏమైనా కొత్త పాయింట్లు. . ." భజగోవిందం వ్యంగ్యంగా విసురు.

"డోంట్ వర్రీ బ్రదర్. . . మీ వంటి మీద ఈగని వాలనిస్తామా. . "

"అది నాకు తెలుసు. . ."

"ఇవాళ ఆఖరి రాత్రి. ఇక్కడ మాకు . . మళ్ళీ ఈ వూరు వస్తామో, రామో తెలియదు. నువ్వెన్ని సదుపాయాలు చేసి మాకు చాలా సంతోషం కలిగించావ్. ఒక్కటి ఉండిపోయింది" అన్నాడు శాస్త్రి వింతాక్రాంతుడై.

షణ్ముగంకూడా అలాగే ముఖం పెట్టాడు,

"ఏమిటో చెప్పండి. . ."

"గుడి కట్టిన వాడు శిఖరంకూడా కట్టాలంటారు. . . ఈ వూరు రసికతకు పేరు పెట్టిన దని హైదరాబాదులో విని తెగ ఉత్సాహంతో ఇద్దరం వచ్చాం. . . రంభా, వూర్వశుల్ని కాలదన్నే కామాక్షులు ఇక్కడ తప్ప మరో చోట లేరన్నారు. మేము ఇద్దరం కళాపోషకులం. . . కళావంతులతో ఈ ఆఖరి రాత్రి ఆనందించాలని ఉవ్విళ్ళూరుతున్నాం. నువ్వు మాకు ఏర్పాటు చేస్తే నిన్ను ఆజన్మాంతం మరిచి పోం. . ." అన్నాడు శాస్త్రిజీ.

"ఆమా. . . ఇటువా. . . ప్లీజ్" అన్నాడు షణ్ముగం.

భజగోవిందం అగ్గిరుద్రుడై అలాంటి పనులకు తను విముఖుడని నొక్కి చెప్పాడు. . . వార వనితలతో వెళ్ళటం చాలా ఘోర పాపం అన్నాడు. . . తనమూ పోతుందన్నాడు. మానమూ పోతుం దన్నాడు. . . వెంటా నెత్తి పైకి ఎక్కుతుందన్నాడు.

"బాబ్బాబూ. . . అన్నిటికీ సిద్ధపడే నీ కాళ్ళు పట్టుకుంటున్నాం. . . ఈ ప్రోగ్రామ్ ఇస్తే చాలు మాకు వేయి సన్మాన సభలు చేసినంత సంతోషిస్తాం. . ." అన్నాడు శాస్త్రి.

షణ్ముగం "అంతే అప్పా" అన్నాడు.

భజగోవిందం బాగా ఆలోచించాడు. సుందోప సుందుల ఈ ఆఖరి రాత్రి సరదా తీర్చేయదలచుకున్నాడు. సరదా తీరుస్తాననే సరికి ఇద్దరు ఎగిరి గంతేశారు. ఇన్‌స్పెక్షను రిపోర్టులు పట్టుకుని పోయి రూమ్‌లో పడేశారు. మిలిటరీ భోజన హోటల్లో మాంసాహారం మస్తుగా తిన్నారు. చెంగ్ పెగ్గ మందు కొట్టారు. మల్లెపూలు గోల్డ్ లీఫు కిళ్ళీలు బిగించారు. . . సెంటు పూసుకున్నారు. . . సిగిరెట్టు ముట్టించి శోభనం పెళ్ళి కొడుకుల్లా తయారయి బయలుదేరారు. భజగోవిందం ఇద్దరి జేబుల్లో ఖర్చుకు డబ్బు ఉంచాడు దారిలో. రంభ ఇంటి దగ్గర రంగయ్య శాస్త్రిని వూర్వశి ఇంటి దగ్గర షణ్ముగాన్ని దించి "అవే స్వర్గద్వారాలు వెళ్ళండి" అన్నాడు భజగోవిందం.

ఇద్దరు ఒంటిచేత్తో నమస్కారం పెట్టి స్వర్గ ద్వారాలు తెరుచుకుని లోనికి పరుగెత్తారు.

"అమ్మయ్యా. . ." ఒక్క నిట్టూర్పు వదిలి వెళ్ళిపోయాడు భజగోవిందం.

* * *

మరునాడు ఉదయం లోకల్ పేపర్లో విశేషాలు వింతల్లో మన సూపరెంట్లని పోలీసులు ఎత్తుకెళ్ళారని రంభా వూర్వశి ఇళ్ళు రాత్రి రెయిడ్ చేసినప్పుడు అక్కడ ఈ ఇద్దరూ రెడ్ హేండెడ్‌గా పట్టుబడ్డారని వ్రాసి ఉంది. రీటాతో కలసి కాఫీ తాగుతూన్న భజగోవిందంకు ఈ వార్త చూడగానే ఆనంద విషాదం కలిగింది. . . రీటా గులాబి బుగ్గ మీద ఒక చిన్న చిటికేసి "ఈ సూపర్నెంట్ల మీద నీ అభిప్రాయం ఏమిటి" అన్నాడు భజగోవిందం.

"ఆఫీసు పనిలో అఖండులు. . . ఇతర పనుల్లో చవటలు. . . నా జడ్జిమెంటు నిన్న సాయంత్రమే వాళ్ళకి చెప్పేశాను" అంది తల పట్టుకు కూచున్న భజగోవిందానికి చక్కిలిగింతలు పెడుతూ.

"అదీ పాయింటే" అన్నాడు భజగోవిందం.

*